విధ్వంసంపై మౌనమేల రాహుల్?


## దొంగల్లా అర్ధరాత్రి చెట్లు ఎందుకు నరుకుతున్నరు?

›12

బాలీవుడ్ నటి రీచా ఛద్దా సూటి ప్రశ్న

స్వార్థాన్ని నరకండి.. చెట్లను కాదు: శ్రీలీల

నా హృదయం ముక్కలైంది: రష్మిక మందన

కోర్టునూ ధిక్కరిస్తారా?: రేణుదేశాయ్




# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

గురువారం
THURSDAY
3.4.2025

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4

సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 298 ‖ వెల (Price) రూ.6.50


గురువారం, సూర్యోదయం: 6-09, సూర్యాస్తమయం: 6-30. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు చైత్ర మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి రాత్రి 9-41 వరకు. నక్షత్రం: రోహిణి ఉదయం 7-02 వరకు, తదుపరి మృగశిర తెల్లవారుజామున 5-52 వరకు. వర్జ్యం: పగలు 12-16 నుంచి పగలు 1-48 వరకు. రాహుకాలం: పగలు 1-51 నుంచి పగలు 3-24 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-16 నుంచి ఉదయం 11-05 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-11 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: రాత్రి 9-29 నుంచి రాత్రి 11-00 వరకు.



గుంట నక్కలమే కావచ్చు..

## మీ లాగా మేం పందికొక్కులం మాత్రం కాదు

దమ్ముంటే ఇక్కడికి రా.. జంకలెక్కడున్నయో చూపిస్తం

రేవంత్‌పై మండిపడ్డ హెచ్‌సీయూ విద్యార్థిని ›6


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com

/ntdailyonline


# సర్కారీ... గూండాగిరీ!



పర్యావరణాన్ని కాపాడాలంటూ ఉద్యమించిన హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ విద్యార్థుల వీపులు పలిగాయి. పిల్లలు, ప్రొఫెసర్లు అనికూడా చూడకుండా బుధవారం పోలీసు లాఠీలు వీరంగం వేశాయి. చదువుల తల్లి నిలయాన్ని కరకు ఖాకీబూట్లు రణరంగంగా మార్చివేశాయి.

గ్రూప్-1 పరీక్షల్లో అక్రమాలు జరిగాయని ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్న పాపానికి నిరుద్యోగ నేత జనార్దన్ మాట్లాడకుండా పోలీసులు చేతులు నోరు మూశారు. ఎక్కడికక్కడ నిరుద్యోగులకు ప్రవేశం లేకుండా కట్టడి చేశారు. కనీసం సమావేశం పెట్టుకోనివ్వ కుండా వచ్చిన వారిని వచ్చినట్టే అరెస్ట్ చేశారు.

### ఇదీ పేరు గొప్ప కాంగ్రెస్.. ప్రజాపాలన!

ఒక్క మాటలో చెప్పాలంటే బుధవారం హైదరాబాద్ మహానగరం అష్టదిగ్బంధానికి గురైంది. హెచ్‌సీయూ విద్యార్థులు నెక్లెస్ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం దగ్గరకు రాకుండా భారీగా పోలీసులు మోహరించారు. బారికేడ్లు పెట్టేశారు. సెంట్రల్ వర్సిటీని దాదాపు ఒక చెరసాలలా మార్చేశారు. మీడియాకు కూడా అనుమతివ్వకుండా గేట్లు మూసేశారు. మరోవైపు గ్రూప్-1 అభ్యర్థులు సమావేశం అవుతారనే అనుమానంతో సిటీ సెంట్రల్ లైబ్రరీకి తాళాలు వేశారు. అశోక్‌నగర్‌కు వెళ్లే అన్ని దారులూ ఆపేశారు.

### ఇది ప్రజా ప్రభుత్వమా? పోలీసు రాజ్యమా?

ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని అడ్డుకోవడానికి కొందరు హైకోర్టుకు వెళ్లారు. పర్యావరణాన్ని కాపాడాలని, రేవంత్ సర్కారు చేస్తున్న విధ్వంసాన్ని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ భూముల్లో చేపట్టిన పనులను తక్షణమే రేపటి దాకా ఆపేయాలని హైకోర్టు ఆదేశించింది. కానీ ప్రభుత్వం కోర్టు ఆర్డర్ కాపీ అందలేదని సాంకేతిక కారణాన్ని చూపుతూ సాయంత్రం దాకా చెట్ల కూల్చివేతను కొనసాగించింది. ఇప్పటికే 80 శాతం చెట్లు ధ్వంసమయ్యాయి.

హైకోర్టు మాటా వినరు..
వర్సిటీలంటే లెక్కలేదు.
ప్రొఫెసర్లంటే గౌరవంలేదు.
మేధావుల మాట వినేదిలేదు.
పర్యావరణం అంటే ప్రేమలేదు.
పిల్లల ఆవేదన అర్థం కాదు.
తెలిసిందల్లా ఒక్కటే..
మొండితనం.. మంకుపట్టు.
వచ్చిందల్లా ఒక్కటే విద్య..
బుల్డోజర్ భాష.. లాఠీ యాస..
ఇదీ రేవంత్ సర్కార్ తీరు.

### ఈ రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి!

### హెచ్‌సీయూ విధ్వంసంపై నివేదిక ఇవ్వండి

- రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర పర్యావరణ శాఖ లేఖ
- పర్యావరణ నిబంధనలు పాటించాలని ఆదేశం
- భూముల వేలంపై ఎన్జీటీలో న్యాయవాది ఫిర్యాదు

›3

## హెచ్‌సీయూలో లాఠీచార్జ్

### పోలీసుల వీరంగం.. వర్సిటీ రణరంగం

శాంతియుత ర్యాలీపై విరుచుకుపడ్డ ఖాకీలు

ప్రొఫెసర్లు అనీ చూడకుండా చితకబాదిన వైనం

విద్యార్థులకు తోడుగా గళం విప్పిన అధ్యాపకులు

చెట్లు పెరిగితే అడవి అయితదా?: ఇది జూపల్లి మాట

**తెలంగాణ సర్కారు దమనకాండ**
రాజ్యసభలో బీఆర్‌ఎస్ ధ్వజం

**పర్యావరణానికి సర్కారు ద్రోహం**
అటవీశాఖకు ఆర్‌ఎస్ ప్రవీణ్ ఫిర్యాదు

**పరిపాలన చేతగాక రేవంత్ దుశ్చర్యలు**
భూములను కాపాడింది మా సర్కారే: కవిత

**కాంగ్రెస్ పార్టీది హరిత సంహారం**
వర్సిటీ భూమిపై చీకటి ఒప్పందం: జగదీశ్‌రెడ్డి

**రేవంత్‌కు జనం బుద్ధిచెప్పితీరుతరు: ప్రశాంత్‌రెడ్డి**

**మేధావుల్లారా.. ఎందుకీ మౌనం?**
రండి.. ప్రజల పక్షాన నిలబడండి: దేశపతి

**ఉద్యమంనాటి రోజులు గుర్తుచేస్తున్నరు: ఎర్రోళ్ల**

**రియల్ మాఫియాకు ప్రోత్సాహం**
కేంద్ర మంత్రి ధర్మేంద్రకు దాసోజు నివేదన

హైదరాబాద్ సిటీబ్యూరో/ కొండాపూర్, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సర్కారీ గూండాగిరి కొనసాగింది. హెచ్‌సీయూ క్యాంపస్‌లో భారీగా పోలీసు బలగాలను మోహరించి, అష్టదిగ్బంధం చేసింది. విశ్వవిద్యాలయం ద్వారాలన్నింటినీ పోలీసులు బారికేడ్లతో మూసివేశారు. మరోవైపు, భూముల వేలానికి వ్యతిరేకంగా క్యాంపస్‌లో శాంతియుతంగా ప్రదర్శన నిర్వహిస్తున్న వర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులపై పోలీసులు లాఠీలతో విరుచుకుపడ్డారు. ఇంకోవైపు, అక్కడ పనులు నిలిపివేయాలంటూ హైకోర్టు స్టే విధించినప్పటికీ, కోర్టు ఆర్డర్ కాపీలు అందలేదంటూ అర్ధరాత్రి వరకూ పనులు కొనసాగించింది. మొత్తానికి బుధవారం హెచ్‌సీయూ క్యాంపస్ రణరంగాన్ని తలపించింది. 400 ఎకరాల వర్సిటీ భూముల వేలాన్ని ›3వ పేజీలో

### ఇంచు భూమి కూడా ఇచ్చే ప్రసక్తే లేదు

యూనివర్సిటీ నుంచి బుల్డోజర్లు వెనక్కి వెళ్లిపోవాల్సిందే

ప్రభుత్వం చూపినవి దొంగ డాక్యుమెంట్లు: అధ్యాపకులు

విపక్షాలపై నిందలు సరికాదు: ప్రొఫెసర్ హరగోపాల్

హెచ్‌సీయూలో ఏం జరుగుతున్నదో నాకు తెల్వదు.. మాట్లాడలేను

ప్రొఫెసర్ కోదండరాం ›3

## సీఎం.. అసెంబ్లీలో ఏం మాటలవి?

### ఆ వ్యాఖ్యలు రాజ్యాంగాన్ని అవమానించడమే.. 10వ షెడ్యూల్‌ను అపహాస్యం చేయడమే

బహిరంగసభకు, అసెంబ్లీకి వ్యత్యాసం ఉంటుంది

మళ్లీ ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కావద్దు

ముఖ్యమంత్రి రేవంత్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం

మేము శక్తిహీనులం కాదు: జస్టిస్ బీఆర్ గవాయ్

స్పీకర్ చర్యలు తీసుకోకుంటే చూస్తూ ఉండాలా?

స్పీకర్‌ను కోర్టుకు పిలిచిన సందర్భాలూ ఉన్నయ్

ప్రజాస్వామ్య రక్షకులుగా మా బాధ్యత నిర్వహిస్తం

ఎమ్మెల్యేల అనర్హత కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): అసెంబ్లీలో ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయింపులకు పాల్పడినా ఉప ఎన్నికలు జరుగవు అంటూ ముఖ్యమంత్రి అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌ను అపహాస్యం చేయడమేనని న్యాయమూర్తులు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్‌తో కూడిన ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారి అనర్హతకు సంబంధించిన నిబంధనలను వివరిస్తుంది. ముఖ్యమంత్రి ఇటువంటి వ్యాఖ్యలను పునరావృతం చేయరాదని, తాము కోర్టు ధిక్కరణ నోటీసులు జారీచేయడంలో కొంత ఆలస్యం చేయవచ్చు.. కానీ శక్తిహీనులం మాత్రం కాదని ఘాటుగా వ్యాఖ్యానించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు ›2వ పేజీలో

## హైకోర్టు వద్దన్నా.. లెక్కే లేదు!




బుధవారం హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన తర్వాత కూడా సెంట్రల్ వర్సిటీ భూముల్లో చెట్ల తొలగింపు దృశ్యం

తక్షణమే పనులు ఆపండి.. హెచ్‌సీయూ భూములపై హైకోర్టు ఉత్తర్వు

ఒక్కరోజు పనులు ఆపాలని ఆదేశం.. నేడు కొనసాగనున్న విచారణ

అయినా చాలా సేపటిదాకా పనులను ఆపని ప్రభుత్వ అధికారులు

కోర్టు ఆర్డర్ చేతికి అందేదాకా కొనసాగించి తీరుతామని స్పష్టీకరణ

తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన మేధావులు, జర్నలిస్టులు, నెటిజనులు

ఫొటోలు, వీడియోల పోస్టింగ్.. ఎట్టకేలకు పనులు ఆపిన ప్రభుత్వం

హైదరాబాద్, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల్లో చేపట్టిన పనులను తక్షణమే నిలిపివేయాలని హైకోర్టు బుధవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఒక్కరోజు పాటు పనులను నిలిపివేయాలని పేర్కొంది. ఈ వివాదానికి సంబంధించి దాఖలైన పిటిషన్లపై గురువారం మధ్యాహ్నం విచారణ చేపడతామని ప్రకటించింది. కోర్టు ఆదేశించినప్పటికీ సదరు వివాదాస్పద భూముల్లో ప్రభుత్వం పనులు కొనసాగించింది. దీనిపై పౌర సంఘాలు, సినీ ప్రముఖులు, సామాజికవేత్తలు, జర్నలిస్టులు మండిపడ్డారు. కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తూ సాయంత్రం వేళ కూడా పనులు ›3వ పేజీలో

### ఇప్పటికి రాలిన మట్టిపూలు 468

›9

కరీంనగర్ జిల్లాలో కౌలురైతు ఆత్మహత్య

### ఉపాధి కరువై ఆటోడ్రైవర్ బలవన్మరణం

›7



బీఆర్‌ఎస్ రజతోత్సవ మహాసభ నిర్వహణ నేపథ్యంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్ జిల్లాల ముఖ్యనేతలతో బుధవారం ఎర్రవెల్లిలో సమావేశమైన పార్టీ అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ›2


NECC NATIONAL EGG CO-ORDINATION COMMITTEE | Vencobb CHICKEN | Suggested Today's Eggs & Broiler Chicken Hyderabad Zone Rates

| 12 Eggs Retail Rate | Ex Farm Live Bird kg | Dressed with Skin kg |
|---|---|---|
| | 146 | 244 |
| ₹ 62 | Retail Live Bird kg | Skin Less kg |
| | 168 | 277 |

Conditions Apply

Issued in the interest of consumers





## రజతోత్సవ మహాసభకు అంకురార్పణ

పూజతో మహాసభ పనులు ప్రారంభం

ఉమ్మడి వరంగల్ జిల్లా నేతల ఆధ్వర్యంలో భూమి చదును, వేదిక ఏర్పాట్లు షురూ ›2

27న బీఆర్‌ఎస్‌పార్టీ రజతోత్సవ మహాసభ





## కలెక్టర్ సందీప్.. జైలుకు పంపాల్నా?

### న్యాయస్థానం ఉత్తర్వులంటే మీకు లెక్కలేదా?

తప్పు జరిగిందని ఓ పక్క ప్రభుత్వం ఒప్పుకుంటే.. మీరు న్యాయవాదితో ప్రత్యేకంగా వాదిస్తారా?

ఎన్నాళ్లు జైల్లో పెట్టాలి? 20 రోజులా? వంద రోజులా?

సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్‌పై హైకోర్టు నిప్పులు

విచారణకు వచ్చి కోర్టులోనే నిల్చుండిపోయిన కలెక్టర్

హైదరాబాద్, ఏప్రిల్ 2 (నమస్తే తెలంగాణ): భూసేకరణకు సంబంధించిన వ్యవహారంలో ఒక పిటిషనర్‌కు పరిహారం చెల్లించాలన్న హైకోర్టు ఉత్తర్వులను అమలుచేయని సిరిసిల్ల కలెక్టర్ సందీప్‌కుమార్‌పై హైకోర్టు నిప్పులు చెరిగింది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయకపోగా పిటిషనర్‌పైనే క్రిమినల్ కేసు నమోదు చేయాలని కింది అధికారులకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఉత్తర్వులను ›2వ పేజీలో

## సీఎండీ పోస్టుకు 20 కోట్ల బేరం?

డైరెక్టర్ పోస్టుకు 2 కోట్లు

గ్రేటర్‌లోని ఓ డీఈ పోస్టుకు రూ.40 లక్షలు

విద్యుత్తు సంస్థల్లో ఉన్నత పదవుల కోసం లంచాలు

ఏఈల బదిలీలకూ పెద్దల అనుమతి తీసుకోవాల్సిందే

9,10 తేదీల్లో డైరెక్టర్ పోస్టులకు ఇంటర్వ్యూలు ›8

### 30 వరకు జిల్లాల్లో సదస్సులు



ఎమ్మెల్యేలకు వినతిపత్రాల అందజేత

సమస్యలపై ఉద్యోగుల పోరుబాట

తెలంగాణ ఎంప్లాయీస్ జేఏసీ చైర్మన్ జగదీశ్వర్ వెల్లడి ›2

## పనులు చేద్దామా వద్దా?

### నెలలుగా సర్కారు బిల్లులు రావడం లేదు



- పనులు చేసి అప్పుల పాలవుతున్నం
- ఆలిండియా బిల్డర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డీవీఎన్ రెడ్డి ›9